క్లుప్తంగా

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు



గొడౌన్‌లో ఎరువుల నిల్వలను పరిశీలిస్తున్న అధికారులు

బొబ్బిలిరూరల్: పట్టణంలోని ఎరువుల దుకాణాలు, గొడౌన్‌లలో తహసీల్దార్ ఎం.శ్రీను ఆధ్వర్యంలో ఏడీఏ శ్యామసుందర్,ఎస్‌ఐ రమేష్, సీఎస్‌డీటీ సాయికృష్ణ గురువారం తనిఖీలు చేశారు. రికార్డులను, గొడౌన్‌లలో ఉన్న స్టాకు నిల్వలను పరిశీలించి రికార్డులతో సరిపోల్చారు. ఈసందర్భంగా తహసీల్దార్ శ్రీను మాట్లాడుతూ యూరియా కృత్రిమ కొరత సృష్టించినా, పక్కదారి పట్టించినా, అధిక ధరలకు విక్రయించినా కేసులు నమోదు చేస్తామని చెప్పారు. నిబంధనలు పాటించకుంటే షాపులు ,గొడౌన్‌లను సీజ్ చేస్తామని దుకాణ యజమానులను హెచ్చరించారు.

పంచాయతీ నిధులపై ఆడిట్



రికార్డులను పరిశీలిస్తున్న ఆడిటర్ దేముడమ్మ

బొబ్బిలిరూరల్: 2024–25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పంచాయతీల్లో ఖర్చు చేసిన నిధులపై మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఆడిట్ నిర్వహించారు. కమ్మవలస,కొత్తపెంట తదితర పంచాయతీల రికార్డులను ఆడిటర్ జి.దేముడమ్మ పరిశీలించారు. పంచాయతీల్లో చేసిన ఖర్చులు, ఇంటి పన్ను వసూళ్లు, ఇతర రాబడుల వివరాలపై ఆడిట్ నిర్వహిస్తున్నట్లు దేముడమ్మ తెలిపారు. మండలంలోని 30 పంచాయతీల్లోనూ ఆడిట్ పూర్తయిందని చెప్పారు.

సెప్టెంబర్ 1న చలో విజయవాడ

రాజాం సిటీ: సీపీఎస్‌ను రద్దు చేసి పాత పింఛన్ విధానం అమలు చేయాలనే డిమాండ్‌తో సెప్టెంబర్ 1న చేపట్టనున్న చలో విజయవాడ కార్యక్రమాన్ని సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులు జయప్రదం చేయాలని ఏపీసీపీఎస్‌ఈఏ జిల్లా ప్రధాన కార్యదర్శి మొయ్యి శ్రీరాములు కోరారు. మండలంలోని పాగిరి హైస్కూల్ ఆవరణలో సంబంధిత వాల్ పోస్టర్లను గురువారం ఆవిష్కరించారు.ఉపాధ్యాయులు చందునాయుడు, రజాక్, శ్రీను పాల్గొన్నారు.

ప్రభుత్వ విధానాలతోనే రైతుల ఆత్మహత్యలు



మాట్లాడుతున్న లక్ష్మునాయుడు

బొబ్బిలి: కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తోన్న రైతు వ్యతిరేక విధానల వల్లే రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని రైతు సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వేమిరెడ్డి లక్ష్మునాయుడు ఆరోపించారు. పట్టణంలోని తన కార్యాలయంలో గురువారం విలేకరులతో మాట్లాడుతూ రైతులు తమ పంటలకు పెట్టిన పెట్టుబడులు రావడంలేదని, పంటలకు మద్ధతు ధరను అందించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయన్నారు.కర్నూలు,అనంతరపురం జిల్లాల్లో ఉల్లి రైతులు దళారుల చేతుల్లో మోసపోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు.రైతుల పండించే పంటల నాణ్యతను దళారులే నిర్ణయిస్తూ రైతులను దగా చేస్తున్నారని,ప్రభుత్వం,అధికారులు రైతులకు అండగా నిలవడం లేదన్నారు.వెంటనే ధరలస్థిరీకరణ నిధిని ఏర్పాటు చేసి రైతాంగాన్ని ప్రభుత్వాలు ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఎరువుల కొరత లేకుండా చూడాలన్నారు. రైతు సంక్షేమ సంఘం సభ్యులు టి.కృష్ణ, వి.రవికుమార్ పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్లను వ్యతిరేకిస్తూ ఉద్యమిద్దాం

రాజాం సిటీ: అమరుల స్ఫూర్తితో స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ఉద్యమిద్దామని సీపీఐ జిల్లా కార్యదర్శి ఉల్లాకుల నీలకంఠేశ్వరయాదవ్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక గాంధీవీధిలోని గాంధీ విగ్రహం వద్ద ప్రతిజ్ఞ దినం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2000 సంవత్సరంలో విద్యుత్ ధరల పెంపును నిరసనగా చేపట్టిన ర్యాలీలో ముగ్గురు అమరులయ్యారని గుర్తు చేశారు. వారిని స్ఫూర్తిగా తీసుకుని ప్రజలు స్మార్ట్ మీటర్ల వ్యతిరేక ఉద్యమానికి మద్దతివ్వాలని కోరారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చంద్రబాబు నాయుడు స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించి ఇప్పుడు వాటిని ఏర్పాటు చేయిస్తుండడం విడ్డూరంగా ఉందన్నా. సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి కనకరాజు, దివాకర్, సీతారాం, కృష్ణ, అసిరినాయుడు, సూరి, తదితరులు పాల్గొన్నారు.

బొబ్బిలిలో..

బొబ్బిలి: పెంచిన విద్యుత్ చార్జీలు, ట్రూఆఫ్ చార్జీలు,స్మార్ట్ మీటర్లు తదితర అంశాలకు వ్యతిరేకంగా ఉద్యమిద్దామని సీపీఎం నాయకులు గురువారం ప్రతిజ్ఞ చేశారు. స్థానిక సీపీఐ కార్యాలయం వద్ద నిర్వహించిన ఈకార్యక్రమంలో ముందుగా 2000 సంవత్సరంలో బషీరాబాగ్ వద్ద పోలీసుల జరిపిన కాల్పుల్లో మరణించిన అమరవీరులకు నివాళులర్పించారు.సీపీఎం నాయకులు బి.యుగంధర్,ఎం ప్రసాద్, ఏడుకొండలు పాల్గొన్నారు.

మహాగణపతిం మనసాస్మరామి



రాజాం: రాజాం వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో పూజలు చేస్తున్న వైఎస్సార్‌సీపీ రాజాం ఇన్‌చార్జ్ డాక్టర్ తలే రాజేష్, తదితరులు



రాజాం: సారధి రోడ్డులో ఏర్పాటు చేసిన మంటపంలో పూజలు చేస్తున్న భక్తులు



రాజాం: లక్ష్మీపురంలో పూజలు చేస్తున్న గ్రామస్తులు



రామభద్రపురం: రామభద్రపురంలోని చొక్కాపు వీధిలో పూజలు చేస్తున్న భక్తులు

వినాయక చవితి ఉత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. బొబ్బిలి, రాజాం నియోజకవర్గాల్లోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఉత్సవ కమిటీలు భారీ సెట్‌లు, మంటపాలు ఏర్పాటు చేసి గణనాథులను ప్రతిష్ఠించారు.ఆది దేవుడికి చిన్నా పెద్దా అంతా కలిసి ప్రత్యేక పూజలు చేశారు. రెండో రోజు గురువారం కూడా మంటపాల్లో పూజలు, అభిషేకాలు కొనసాగాయి. ఊరూరా వినాయక మంటపాలు ఏర్పాటు చేయడం, వాటి వద్ద చిన్నారులు, యువత నృత్యాలు చేస్తుండడంతో సందడి వాతావరణం నెలకొంది. పలుగ్రామాల్లో గురువారం అన్నదానం నిర్వహించారు.

– సాక్షి నెట్ వర్క్



రాజాం సిటీ: పొనుగుటివలసలో ఈఫిల్ టవర్ సెట్‌తో ఏర్పాటుచేసిన మంటపం వద్ద సెల్ఫీ తీసుకుంటున్న యువత



రాజాం సిటీ: రాజాంలోని చిన్నచెరువు గట్టుపై మంటపంలో పూజలు చేస్తున్న బాలికలు



తెర్లాం: తెర్లాంలో పూజలు చేస్తున్న భక్తులు



రేగిడి: కందిశలో పూజల్లో పాల్గొన్న భక్తులు



తెర్లాం:లోచర్లలో పూజలందుకుంటున్న గణనాథుడు



రాజాం సిటీ: కంచరాంలో నాణాలతో చేసిన వినాయకుడు



వంగర: కొట్టిశలో పూజలు చేస్తున్న భక్తులు



బొబ్బిలిరూరల్: పక్కి గ్రామంలో పూజలు చేస్తున్న మహిళలు



బాడంగి: ముగడ గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయకుడు



బాడంగి: బాడంగిలో పూజలు చేస్తున్న యువకులు



సంతకవిటి: వాసుదేవపట్నంలో పూజలందుకుంటున్న గణనాథుడు



బాడంగి: ముగడ కాలనీలో పూజలు చేస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు



బాడంగి: చినభీమవరంలో అన్నదానం



రామభద్రపురం: రామభద్రపురంలో వినాయకుడిని నిమజ్జనానికి తరలిస్తున్న యువకులు

రోడ్ల పునరుద్ధరణ హామీ ఏమైంది..?

- బేబీ నాయనపై శంబంగి ఫైర్



మాట్లాడుతున్న శంబంగి తదితరులు

బొబ్బిలి: తాను ఎమ్మెల్యేగా ఎన్నికైతే బొబ్బిలిలోను కాలేజ్ రోడ్డును బ్రహ్మాండంగా తీర్చిదిద్దుతానని, నియోజకవర్గంలోని రహదారుల పునరద్ధరణ చేస్తామని, మరమ్మతులు చేయించేస్తానని ఇచ్చిన హామీలు ఏమయ్యాయని మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు ఎమ్మెల్యే బేబీ నాయనను ప్రశ్నించారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మెట్టవలస నుంచి సీతానగరం మండలం ఎన్‌సీఎస్ సుగర్ ఫ్యాక్టరీ వరకు రెండంచెల రహదారి నిర్మాణానికి తాము ప్రయత్నించామని, సాంకేతిక కారణాలు, ఎన్నికల మూలంగా అప్పట్లో పనులు నిలిచిపోయాయన్నారు.ఫ్లై ఓవర్ నుంచి పాత బొబ్బిలి వరకు ఉన్న కొద్దిపాటి రహదారిలోనే సంవత్సరం మూడు మాసాల్లో ఏడుగురు యువత మృతిచెందడం బాధాకరమన్నారు. ఎక్కడా రోడ్లకు మరమ్మతులు జరగకపోయినప్పటికీ తన సొంత నిధులతో రోడ్ల మరమ్మతులు చేయించేస్తున్నానని, రోడ్లు నిర్మించేస్తున్నాని ఎమ్మెల్యే బేబీ నాయను చెప్పుకుని తిరుగుతున్నారని మండిపడ్డారు. మున్సిపల్ మాజీ చైర్మన్ ఎస్.వి. మురళీకృష్ణారావు, బాడంగి మండల వైఎస్సార్‌సీపీ యువజన విభాగం అధ్యక్షుడు బేతనపల్లి శంకరరావు, ప్రధాన కార్యదర్శి తెర్లి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ల నిరసన



రాజాం సిటీ: ర్యాలీగా తహసీల్దార్ కార్యాలయానికి వెళుతున్న ఆటో డ్రైవర్లు



తెర్లాం: నిరసన తెలుపుతున్న ఆటో డ్రైవర్లు

రాజాం సిటీ: తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆటో డ్రైవర్లు గురువారం నిరసన తెలిపారు.నియోజకవర్గంలోని నాలుగు మండలాల ఆటో డ్రైవర్లు రాజాం పట్టణంలోని బొబ్బిలి జంక్షన్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ఆటోలతో ర్యాలీ చేశారు. ఆటో డ్రైవర్ల యూనియన్ నాయకులు కోటి,నారాయణరావు మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం కల్పించడం ద్వారా తమకు అన్యాయం జరిగిందన్నారు. కూటమి ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వాహనమిత్ర పథకంలో భాగంగా ఏడాదికి రూ. 15వేల నుంచి రూ.25వేలు సాయం ఇవ్వాలని, థర్డ్ పార్టీ ఇన్స్యూరెన్స్ చార్జీలు తగ్గించాలని, వా హన రిపేర్ పార్ట్స్‌పై జీఎస్‌టీ ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. అనంతరం డీటీ రాజశేఖర్‌కు వినతిపత్రం అందజేశారు. మండల కార్మికుల సంఘం గౌరవాధ్యక్షుడు రామ్మూర్తినాయుడు పాల్గొన్నారు.

తెర్లాంలో ..

తెర్లాం: మండల కేంద్రంలో వివిధ గ్రామాలకు చెందిన ఆటో డ్రైవర్లు గురువారం నిరసన తెలిపారు. స్థానిక పాత బస్‌స్టాండ్ నుంచి పోలీస్‌స్టేషన్ వరకు భారీ ర్యాలీ చేశారు. వీరికి సీఐటీయూ మండల నాయకుడు ఎస్.గోపాలం సంఘీభావం తెలిపారు.

ఈనెల 30న బొబ్బిలిలో ధర్నా

బొబ్బిలి: ఆటోడ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 30న ఉదయం 9 గంటల నుంచి బొబ్బిలిలో నిరసన ప్రదర్శనలు, ధర్నా చేపట్టనున్నామని ఆటో కార్మికుల సంఘం గౌరవాధ్యక్షుడు పొట్నూరు శంకరరావు తెలిపారు. స్థానిక ఆర్టీసీ కాంప్లెక్సు వద్ద గురువారం విలేకరుల తో మాట్లాడుతూ లైసెన్స్ కలిగిన ప్రతీ డ్రైవర్‌కు ప్రభుత్వం రూ. 25వేల ఆర్థిక సహాయాన్ని అందించాలని డిమాండ్ చేశారు. రవాణారంగ కార్మికులు, ఆటో డ్రైవర్లకు కనీసం ఒక్క సంక్షేమ పథకాన్ని కూడా అమలు చేయకపోవడం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమన్నారు.

మోసం చేయడంలో బాబు సిద్ధహస్తుడు



చంద్రబాబు మోసాలను ప్రజలకు వివరిస్తున్న శంబంగి

బొబ్బిలి: నమ్మించి మోసం చేయడంలో చంద్రబాబు సిద్ధహస్తుడని మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకటచినప్పలనాయుడు అన్నారు.పట్టణంలోని 17వ వార్డులో 'బాబు ష్యూరిటీ -మోసం గ్యారెంటీ' కార్యక్రమం గురువారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు,నాయకులతో ఇంటింటికీ వెళ్లి ఎన్నికల వేళ సూపర్ సిక్స్‌తో పాటు చంద్రబాబు గుప్పించిన వందలాది హామీలను, వాటిని నెరవేర్చకుండా రాష్ట్ర ప్రజలకు మోసం చేస్తున్న తీరును వివరించారు. ఎన్నికల హామీలు అమలు చేయమంటే నిధులు లేవని చంద్రబాబు చేతులెత్తేస్తున్నారని, మరో వైపు దివ్యాంగు లకు పెన్షన్లు తొలగించేస్తున్నారని మండిపడ్డారు. దివ్యాంగులకు అండగా వైఎస్సార్‌సీపీ ఉంటుందని, వారి తరఫున పోరాటం చేస్తామని చెప్పారు. మున్సిపల్ మాజీ చైర్మన్ సావు మురళీకృష్ణ, వార్డు ఇన్‌చార్జ్ గునాన శ్రీరామమూర్తి, జిల్లా ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు షేక్ అన్వర్‌భాషా, ఆయా వార్డుల ఇన్‌చార్జ్‌లు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి



మాట్లాడుతున్న విద్యుత్ శాఖ జిల్లా ఎస్‌ఈ లక్ష్మణరావు

తెర్లాం: విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలందించాలని విద్యుత్ శాఖ జిల్లా సూపరింటెండెంట్ ఇంజినీర్(ఎస్‌ఈ) ముప్వల లక్ష్మణరావు విద్యుత్ శాఖ సిబ్బందికి సూచించారు. స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద 'వినియోగదారులతో- మేము' అనే కార్యక్రమాన్ని ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ బి.రఘు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్‌ఈ మాట్లాడుతూ గ్రామస్థాయిలో విద్యుత్ వినియోగదారుల సమస్యలు తెలుసుకునేందుకు 'వినియోగదారులతో-మేము' కార్యక్రమాన్ని ప్రభుత్వం రూపొందించిందని చెప్పారు.వినియోగదారులు తమ సమస్యలను తెలియజేస్తే వాటిని సకాలంలో పరిష్కరించేందుకు తమవంతు కృషి చేస్తామని తెలిపారు. విద్యుత్ లోడ్ క్రమబద్ధీకరించుకునేందుకు డిసెంబర్ 31ఆఖరు తేదీ అని, క్రమబద్ధీకరించుకునే వినియోగదారులకు ప్రభుత్వం 50 శాతం రాయితీ ఇస్తుందని వివరించారు. పీఎం సూర్యఘర్ పథకంపై అవగాహన కల్పించారు. మాజీ ఎంపీపీ నర్సుపల్లి వెంకటేశ్వరరావు మండల కేంద్రంలో విద్యుత్ సమస్యలను, సిబ్బంది పనితీరును అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. తమ సచివాలయానికి జేఎల్‌ఎంను నియమించాలని కుసుమూరు మాజీ సర్పంచ్ సిరికి సూర్యనారాయణ కోరారు.ఏడీఈ ఉదయభాను, ఏఈ టి.శ్రీనివాసరావు, ఎల్‌ఐలు, జేఎల్‌ఎంలు పాల్గొన్నారు.

తీరని యూరియా కష్టాలు

- పంపిణీలో కూటమి నేతల పెత్తనం



పిట్టాడ రైతు సేవా కేంద్రానికి వచ్చిన రైతులు

మెంటాడ: మండల రైతులకు యూరియా కష్టాలు కొనసాగుతున్నాయి. గ్రామాల్లోని ఏ ఒక్క రైతు సేవా కేంద్రంలో నూ రైతులందరికీ ఎరువులు లభించడంలేదు. కొద్ది మంది రైతులకు అరకొరగా యూరియా అందుతోంది.మండలంలోని ఇద్దనవలస, పిట్టాడ రైతు సేవా కేంద్రాల్లో బుధవారం యూరియా పంపిణీ జరిగింది. ఇద్దన వలస రైతు సేవా కేంద్రం పరిధిలో ఇద్దనవలస, కొంపంగి గ్రామాలు ఉండడంతో ఆ రెండు గ్రామాల రైతులు యూరి యా కోసం వచ్చారు. అయితే కొంతమందికి మాత్రమే యూరియా అందడంతో అక్కడి సిబ్బందిని రైతులు నిలదీశారు. దీంతో స్థానిక టీడీపీ నాయకులు రైతులతో వాగ్వాదానికి దిగారు. పిట్టాడలో 498 మంది రైతులు ఉండగా 120 బస్తాలు వచ్చాయి. యూరియా పంపిణీపై రైతులకు సమా చారం ఇవ్వకుండా కూటమి నేతలు గుట్టుగా వచ్చి యూరియా తీసుకుపోయారు. ఈసమాచారం తెలుసు కునికొందరు రైతులు రైతుసేవా కేంద్రానికి వచ్చి అక్కడి సిబ్బందిని ప్రశ్నించగా, సిబ్బంది కేంద్రాన్నిమూసేసి వెళ్లిపోయారు.ఎరువుల పంపిణీలో కూటమి నేతల పెత్తనం ఏమిటని వారిని తిట్టుకుంటూ రైతులు నిరాశతో వెనుతిరిగారు.

రైతుల నడ్డివిరిచిన కూటమి ప్రభుత్వం

- ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్



విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ విక్రాంత్

రేగిడి: కూటమి ప్రభుత్వం రైతుల నడ్డి విరిచిందని ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ ఆరోపించా రు. మండల కేంద్రంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి, వాటి ద్వారా రైతులకు ఎరువులు, విత్తనాలు సమృద్ధిగా అందజేశారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాల పేరును రైతు సేవాకేంద్రాలుగా మార్చింది కానీ వాటి ద్వారా రైతులకు పూర్తి స్థాయిలో సేవలు అందడం లేదన్నారు. ఎరువుల సరఫరాలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. రైతు సేవా కేంద్రాల ద్వారా అరకొరగా యూరియా పంపిణీ చేసి మమ అనిపిస్తున్నారని, ప్రైవేటు దుకాణాల్లో సైతం యూరియా దొరకక, ఉన్నా అధిక ధరలు చెల్లించ లేక రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. రైతులు కూటమి ప్రభుత్వాని శాపనార్థాలు పెడుతున్నారని అన్నారు. ఈ ఏడాది రైతులు వరిపంటను పండించడం కష్టసాధ్యంగా మారిందని వివరించారు. కూటమి ప్రభుత్వం పరిపాలన, ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసి, ప్రతిపక్షపార్టీ నాయకులను అరెస్టు చేయడంపై దృష్టి సారించిందని మండిపడ్డారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ వావిలపల్లి జగన్‌మోహన రావు, పార్టీ రాజాం నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు కరణం శ్రీనివాసరావు పాల్గొన్నారు.